---> LBRCE Student D.Avinash,IV, EEE got 2nd Place in State Level Yoga Championship from 09-09-2017 to 11-09-2017 held at Tirupathi

ఉదినాడు - 19-9-17.

యోగా పోటీలో ప్రతిభ

మైలవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్‌షిప్‌లో తమ కళాశాల విద్యార్థి ద్వితీయ స్థానం సాధించినట్లు మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతిలో జరిగిన పోటీల్లో చివరి సంవత్సరం ఈఈఈ విద్యార్థి వి.ప్రతాప్‌రెడ్డి 21-25 వయసు విభాగంలో ప్రతిభ చాటినట్లు పేర్కొన్నారు. త్వరలో ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థిని, యోగా గురువు జి. రామలింగేశ్వరరావులను కళాశాల చైర్మన్ బాలిరెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, తదితరులు అభినందించారు.

ప్రతిభ చాటిన విద్యార్థికి ధ్రువపత్రం అందిస్తున్న ప్రిన్సిపాల్

ఆంధ్రప్రభ 19-9-17.

జాతీయ యోగా పోటీలకు ఎల్‌బీఆర్‌సీఈ విద్యార్థి

మైలవరం, సెప్టెంబర్ 18 (కెఎన్‌ఎస్): స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి వి. ప్రతాప్‌రెడ్డి జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 9 నుండి 11 వరకు యోగా ఆసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 42వ స్టేట్ లెవెల్ యోగాసన ఛాంపియన్‌షిప్ - 2017 ను తిరుపతిలో నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతాప్ 21-25 సంవత్సరాల విభాగంలో ద్వితీయస్థానం సాధించి ఉత్తర ప్రదేశ్‌లో జరిగే నేషనల్ లెవెల్ పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ప్రతాప్‌ను, యోగా ట్రైనర్ జి.రామలింగేశ్వరరావును కళాశాల చైర్మన్ లకిరెడ్డి బాలిరెడ్డి, ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు తదితరులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థితో కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు

ఆంధ్రభూమి 19-9-17.

రాష్ట్రస్థాయి యోగాలో ఎల్బీఆర్సీఇ విద్యార్థి ప్రతిభ

మైలవరం, సెప్టెంబర్ 18: రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో స్థానిక ఎల్బీఆర్సీఇ విద్యార్థి ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ కె అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల తిరుపతిలో జరిగిన 42వ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో కళాశాలకు చెందిన వి ప్రతాప్‌రెడ్డి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈవిద్యార్థి త్వరలో ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన వివరించారు. ఈవిద్యార్థితోపాటు ఇతనికి శిక్షణ ఇచ్చిన యోగా గురువు రామలింగేశ్వరరావును కళాశాల చైర్మన్ ఎల్ బాలిరెడ్డి, ప్రెసిడెంట్ జి శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఫ్రా డైరెక్టర్ కె తిమ్మారెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

విజేతతో ప్రిన్సిపాల్, యోగా గురువు

ఆంధ్రజ్యోతి 19-9-17.

యోగాలో ఎల్బీఆర్‌సీఈ విద్యార్థి ప్రతిభ

మైలవరం: యోగా అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 42వ స్టేట్ లెవెల్ యోగాసన ఛాంపియన్‌షిప్-2017లో స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి వి.ప్రతాప్‌రెడ్డి అండర్-25 విభాగంలో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఈ విద్యార్థి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డిని కళాశాల చైర్మన్ బాలిరెడ్డి, ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి, కె.తిమ్మారెడ్డి, సిబ్బంది అభినందించారు.

విద్యార్థికి ప్రశంసాపత్రం అందిస్తున్న యాజమాన్యం

సాక్షి 19-9-17

యోగా పోటీల్లో ప్రతాప్‌రెడ్డి ప్రతిభ

ప్రతాపరెడ్డిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు

మైలవరం:రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్ షిప్ పోటీలలో మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ట్రిపుల్‌ఈ నాలుగో సంవత్సరం విద్యార్థి వి. ప్రతాపరెడ్డి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు తెలిపారు. యోగా ఛాంపియన్ షిప్ పోటీలు తిరుపతిలో ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించినట్లు చెప్పారు. పోటీలలో తమ కళాశాల విద్యార్థి ప్రతాపరెడ్డి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఉత్తర్ ప్రదేశ్ లో జరిగే ఛాంపియన్ షిప్ పోటీలకు విద్యార్థి ఎంపికయ్యారని వెల్లడించారు. ప్రతాపరెడ్డి ని కళాశాల చైర్మన్ లకిరెడ్డి బాలిరెడ్డి , ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ కె. తిమ్మారెడ్డి తదితరులు అభినందించారు.

సాక్షి: 19-9-2017.

LAKIREDDY BALIREDDY COLLEGE OF ENGG. LIBRARY